## ఎస్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ

పత్రికా ప్రకటన తేది.**19-07-2024**

### గంజాయి విక్రయించు నిందితులను అరెస్ట్ చేసిన ఎస్.టి.ఆర్.జిల్లా "యాంటి నార్కోటిక్ సెల్" మరియు లా& ఆర్డర్ బృందాలు.

నిందితుల వద్ద నుండి సుమారు **90.5** కె.జి.ల గంజాయి స్వాధీనం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర డి.జి.పి. శ్రీ ద్వారకాతిరుమలరావు ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు పటిష్టమైన **100** రోజుల యాకక్షన్ ప్లాన్ లో భాగంగా ఎస్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ పర్యవేక్షణలో పోలీస్ కమీషనరేట్ పరిధిలో సిటి టాస్క్ ఫోర్స్ మరియు లా & ఆర్డర్ పోలీసులు గంజాయి రవాణా, విక్రయం, కొనుగోలు, సరఫరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం మరియు గతంలో పలు అక్రమ మాదకద్రవ్యాల కేసులలో అరెస్ట్ కాకుండా తప్పించుకుని తిరుగుతున్న వారిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో గత కేసులలో అరెస్ట్ కాకుండా తప్పించుకు తిరుగుతున్న మరియు గంజాయి సరఫరా చేయడంలో కీలక వ్యక్తి తోపాటు మరో **14** మందిని మాచవరం, సుర్యారావుపేట, భవానిపురం మరియు కృష్ణ లంక పోలీస్ స్టేషన్ల పరిధిలోని వేరు వేరు ప్రదేశాలలో అదుపులోనికి తీసుకుని వారిని విచారించి వారి వద్ద నుండి సుమారు **90.5** కె.జి.ల గంజాయిని, దొంగిలించబడిన ఒక యాక్సిస్ బండిని స్వాదీనం చేసుకుని సదరు నిందితులను ఈ రోజు అరెస్ట్ చేయడం జరిగింది.

నిందితుల వివరాలు:

మాచవరం పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం.**279/2024 NDPS Act** కేసులో

**1.** ఒరిస్సా, భరంపూర్ కు చెందిన పింకి రౌత్ (**49**సం.)

**2.** గుంటూరు జిల్లా, తాడేపల్లికి చెందిన గోగినేని మాధవరావు @ మాధవ (**25** సం.)

సుర్యారావుపేట పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం.**185/2024 NDPS Act** కేసులో

**3.** తెలంగాణా, మేడ్చల్, పోతయిపల్లికి చెందిన మురుగస్ మణికంఠ @ మ్యాక్సీ @ మణి(**22** సం.)

**4.** తెలంగాణా, మేడ్చల్ జిల్లా, పోతయిపల్లికి చెందిన సంకేలి గణేష్ @ గణి (**23** సం.)

మాచవరం పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం.**283/2024 NDPS Act** కేసులో

**5.** కృష్ణా జిల్లా, పెనమలూరుకు చెందిన షేక్ మొహమ్మద్ గౌస్ (**27** సం.)

**6.** కృష్ణా జిల్లా, పెనమలూరుకు చెందిన అబ్దుల్ హబీబ్ (**24** సం.)

**7.** విజయవాడ అజిత్ సింగ్ నగర్ కు చెందిన మర్రి రఘురాం@రఘు (**31** సం.)

**8.** విజయవాడ మాచవరం డౌన్ కు చెందిన కొమ్ము రాకేశ్(**24** సం.)

భవానిపురం పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం.**439/2024 NDPS Act** కేసులో

**9.** విజయవాడ భవానిపురంకు చెందిన పాలెటి మమత రాజు @ మమత (**25** సం.)

**10.** విజయవాడ భవానిపురంకు చెందిన మహమ్మద్ ముజ్జమిల్ సుల్తాన్ (**22** సం.)

**11.** విజయవాడ భవానిపురంకు చెందిన షేక్ నజీర్ (**25** సం.)

**12.** విజయవాడ భవానిపురంకు చెందిన మత్తే నాని (**28** సం.)

**13.** విజయవాడ భవానిపురంకు చెందిన ఇల్లురి మధుసూదన్ రెడ్డి @ మధు (**29** సం.)

కృష్ణ లంక పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం.**306/2024 NDPS Act** కేసులో

**14.** విజయవాడ కృష్ణ లంక కు చెందిన అడపాల వంశీ @ పండు (**23** సం.)

**15.** విజయవాడ కృష్ణ లంక కు చెందిన అమన్ సింగ్ @ మోనో (**21** సం.)

వీరందరూ వేరు వేరు మార్గాల ద్వారా గంజాయికి అలవాటు పడి, సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి వాటిని విజయవాడలోని పలు ప్రాంతాలలోని యువకులకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు.

వీరిలో గంజాయి సరఫరా చేయడంలో కీలక వ్యక్తి అయిన ఒరిస్సాకు చెందిన పింకి రౌత్ సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో భరంపుర్ దగ్గరలోని పూల్బాని ఏజెన్సీ నుండి కొందరు గిరిజనుల వద్ద నుండి గంజాయిని సేకరించి వాటిని అధిక డబ్బులకు ఇతరులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడు. ఇతను వారి వద్ద నుండి తక్కువ డబ్బులకు గంజాయి కొనుగోలు చేసి వాటిని ప్యాకెట్లుగా తయారు చేసి వారి వద్దకు వచ్చిన వారికి అమ్ముతూ అదేవిధంగా ఇతర ప్రదేశాల నుండి వచ్చిన వారికి కేజీ ప్యాకెట్ల రూపంలో అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడు. నిందితులు బరంపురం మరియు సీలేరు ఏరియాల నుండి కె.జి. ప్యాకెట్ల రూపంలో తీసుకుని వచ్చి విజయవాడ మరియు చుట్టుపక్కల ప్రాంతాలలోని వారికి చిన్న చిన్న ప్యాకేట్లుగా తయారు చేసి అమ్ముతున్నారు.

ఈ కేసులలో నిందితులైన మరికొందరు పరారిలో ఉన్నారు, వీరితోపాటు పింకి రౌత్ తో సంబంధాలు కలిగిన వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

- ప్రజలందరూ మీ పరిసర ప్రాంతాలలో ఏమైనా గంజాయి సాగు, మత్తుపదార్థాలను రవాణా, విక్రయించడం మరియు సేవించడం వాటికి సంబంధించిన సమాచారాన్ని ఈ క్రింది తెలిపిన ప్రత్యేక నెంబర్ మరియు **Mail.ID** ల ద్వారా నార్కోటిక్ సెల్ పోలీస్ వారికి తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడును. నెంబర్: **9121162475**
- **Mail.ID: antinarcoticcell@vza.appolice.gov.in**